# పదిలక్షలలో ఒక్కరు

## *One In A Million*

1 సహో, షకారియన్ ధన్యవాదాలు నీకు. స్నేహితులారా! ప్రాతఃకాలవేళ శుభోదయము. ఈ ఘనమైన మహాసభకు ముందుగా, ఎంబసీ హోటలులో ఈ వారంలో జరుగనైయున్న కూడికలకు ముందు లాస్ ఏంజల్స్‌లో ఈ ఉదయం, మరలా యిక్కడ యుండుట నిజంగా మంచిది. మిమ్ములనందరిని అక్కడ చూడాలని నేను అపేక్షిస్తున్నాను. మనమందరముకూడా, ప్రభువైన యేసును అక్కడ కలవాలని, ఆయనను అక్కడ చూడాలని ఎంతో ఆపేక్షతో యున్నాము. "ఎక్కడ యిద్దరు ముగ్గురుకూడి యుందురో" అక్కడ ఆయన యుండునని వాగ్దానముచేశాడు.

2 ప్రజలందరు ప్రాతఃకాలఫలహారము కొఱకు, మరియు ఉపదేశము కొఱకు అత్యాశలతో ఎదురుచూచుచుండగా, ఈ సభాభవనపు మెట్ల మీదనుండి నేనిక్కడకు ఈ ఉదయం వచ్చుచున్నప్పుడు, నేను నిజంగా ఆయనను కలసికున్నాను. మరియు యిక్కడ మిమ్ములను మరియు రేడియో సభికులను సమావేశపరచుట మంచిది తరువాత అంతస్తుకు వెళ్ళుటకు ఇక్కడున్న వారిలో చాలామంది యున్నారు. మాట్లాడుటకుకొద్దిమంది యిక్కడున్నారు. గుండెజబ్బుతో, నున్నవారు, వారి శరీరములో పలువిధాలైన బాధలతోనున్న వారు, వారి చాలాచాలా విన్నపాలు చూశాను. వ్యాధి బాధలతోనున్న వారికి ప్రార్థించుటకే యిక్కడ మేమున్నాము.

3 ఇప్పుడే మెట్లపైన నేను నిలబడియున్నపుడు... ఆ వృద్ధుడైన పెద్దాయనను నేను చూస్తున్నాను. అతడు నాయొద్దకు వచ్చి "సహోదరుడా. బ్రెన్‌హాం! సంవత్సరాల క్రితం..." అతడు చెప్పాడు, ఎంతో ముదిరి పోయిన గుండెజబ్బు అతని కున్నదని చెప్పాడు... అతడు చనిపోతాడని వారు అనుకున్నారని చెప్పాడు. అతనికై ప్రార్థన చేయబడినది. దేవుని కృప అతనిని స్వస్థపరచినది. అతడిపుడు యిక్కడ ఈ ఉదయం ఉన్నాడు, అతడు ఎనభైలో ఉన్నాడు ఎంతో ఆనందంగా ఉన్నాడు. కనుక, మనకది ఒక క్రొత్త పట్టును స్వీకరించినట్లు జేస్తుంది.

4 ఇపుడు నేను నిజముగా, అక్కడనున్న రేడియో ప్రాంతమందున్న ప్రజల

ప్రార్ధనలను, యింకా యిక్కడున్నవారి ప్రార్ధనలను నేను వేడుకుంటున్నాను. ఈ కూడిక అయిపోయిన తరువాత, నేను యూరప్‌కు, అక్కడ నుండి ఆఫ్రికా, మరియు ఆ చుట్టుప్రాంతములకు కూటముల నిమిత్తమై నేను వెళ్ళుచున్నాను. ఇది దర్శనం ద్వారా వెళ్ళుట యౌతున్నది. కాబట్టి, అది ఘనమైన కూటము అక్కడ జరుగబోతున్నది. అది ఖచ్చితమని నేను నిశ్చయించుకొనుచున్నాను. నన్ను ప్రభువు తిరిగి వెనుకకు రమ్మని కోరినట్లుగా అనేక సంవత్సరములు నేను భావించాను. ఆయన నాకు అనుగ్రహించిన అతిస్వల్పమైన దీనపరిచర్య, అక్కడ దానితో ఆయన ఆలాగే ముగింపు చేయునని నేనకొనుటలేదు. సువార్త వలద్వారా నేను పట్టుకోవలసిన ఒక ఆత్మ అక్కడున్నట్లుగా అగుపిస్తున్నది. దైవికస్వస్థత వలన, రోగులకై ప్రార్ధించుట వలన, ప్రజలలో వలవేయుట వలన, ఆయన నాకిచ్చును. మీ ప్రార్ధనలను నేను నిజముగా ఆశపడుచున్నాను, ఇక్కడున్న మీరు మరియు బయట రేడియో సభికులలో ఎవరున్నారో వారిని నేను వేడుకొనుచున్నాను.

5 ఇపుడు ఆలా పాఠము తీసికొని బోధించుటకు నాకు సమయము లేదు. కొద్దినిముషాల తరువాత యిక్కడ, ఈ సభాశాలలో నేను దానినే ఎదురుచూచుచున్నది బోధించుటకు సమయము లేదు. అయితే కొద్ది నిముషాలు మీతో పరచయమౌటకు మరియు మాట్లాడుటకు ఆశించుచున్నాను. దూర్మప్రాంతముననున్న అక్కడ యున్నవారిని, నేను ప్రార్ధన అడుగుచున్నాను. ఆలాగే యిక్కడున్నవారిని కూడా అడుగుచున్నాను. మంచివారైన, ఈ క్రొత్త స్నేహితులను నేను క్రితం, కలవనివారిని . ఈ ఉదయము వారిని కలసికొనుటకు నేను వచ్చినందులకు నిజముగా ఆనందంగా యున్నాను.

6 వేరువేరు స్థలములలోని కూటములలో, ఎంతో గొప్ప సమయసందర్భాలు మాకు సంభవించినవి. యింకెక్కువగా నేను దాటిపోను. ఆదెంతో విరామము లేకున్నది. ఇండియానాలోని జఫర్‌సర్‌విల్ నుండి ఆరిజోనాలోని టూసన్ వరకు మేము రహదారిని వేడిగా వుంచుటకు ప్రయత్నించాము. కొన్ని సంవత్సరాల క్రితం ఎక్కడకైతే ప్రభువు యొక్క దర్శనం ద్వారా మేము కదలి వెళ్ళితిమో, నేనెక్కడకు వెళ్ళు చుంటినో, తెలియకనే అక్కడకు అది, మమ్ములను పంపియుండెను. ఇక్కడ క్లిఫ్టన్‌లోనున్న, మీలో అనేక మందితో ఫీనిక్స్ కూటములు ముగియక ముందు వచ్చినటువంటి దర్శనమును గూర్చి నేను చెప్పియుంటిని. ఒక కుచ్చులో (గుమికూర్పు) ఏడుగురు దూతలను నేను చూచితిని.

7 రేడియో సభికులకు – మీలో అనేకమంది బహుశా సంపూర్ణ సువార్తకు చెందినవారు కారని నాకు తెలుసు. ఇది కొద్దిగా మీకు మర్మముగా అగుపించవచ్చును. అది...నాదియౌతుంది. ఎవరైన, దేనినైనా వివరించగలిగితే, విశ్వాసముద్వారా కాకుండా మరోవిధముగా అంగీకరించనవసరం లేదు. మనము వివరించలేని విషయం అది. విశ్వాసము ద్వారానే మనమది అంగీకరించవలసియున్నది. దేవుని మనము అర్థంచెప్పలేము. ఏమనుష్యుడు దేవుని గూర్చి అర్థంచెప్పలేడు. ఆయన సర్వోత్కృష్ట పరిపాలకుడు. ఆయన మహాబలవంతుడు, శక్తిమంతుడు మనము ...మనము అలాగు అంగీకరించవలసినదే. ఎందుకనగా ఆయన అక్కడ యున్నాడని మనమెరుగుదుము కనుక, ఆ తరువాత మన విశ్వాసము ద్వారా దానిని అంగీకరించుటవలన తిరిగి మనకు ఆయన క్రియా రూపకమైన ప్రత్యుత్తరము పరిశుద్ధాత్మ బాప్తిస్మము తెచ్చును.

8 దానినే కొద్ది నిముషాలలో మీతో మాట్లాడనైయున్నాను "దేవుని మార్గము, ఒక ఆరాధన స్థలము" అను దానిపై మాట్లాడనైయున్నాను. నీవు ఆయనను ఆరాధింపగల ఒకే ఒక స్థలము, నిన్ను కలసికొను ఒకే యొక స్థలము. ఒకటి అక్కడయున్నది... అన్నిటిలో దేవుడు కలసికొను ఒక సంఘమున్నది. ఒక స్థలమున్నది. ఒక సమయమున్నది. ఒక జనము ఉంటున్నది. ఇక్కడున్న మీ హృదయాలలో ప్రభువు వర్తమానమును దీవించునని నేను నిరీక్షించుచున్నాను.

9 టూసన్‌కు, వచ్చుచున్నాను. ప్రభువు నామమును బట్టి, మీతో ఆ దర్శనములను మాట్లాడుట అది వింతగా ఉన్నది. వాటిలో ఏ ఒక్కటైనా జ్ఞప్తికితెచ్చి, దానినెపుడైనా జ్ఞప్తికి తెచ్చుకొనమని ఎవరినైనా అడిగినట్లు లేదు. సత్యము తప్ప ఏనాడు కూడా మరేదైనా ఆయన చెప్పలేదు. అది ఏవిధముగా జరుగునని ఆయన చెప్పియుండెనో, ఆలాగే ఎల్లప్పుడూ జరిగియుండెను.

10 లేఖనముల ప్రకారముగా, ఈ కడవరి దినములలో ఆయన మన యొద్దకు ఈ విధమైన పరిచర్యద్వారా తిరిగి రావలసియున్నది. ఆత్మ బాప్తిస్మము తరువాత భాషలు మాట్లాడుట, దైవిక స్వస్థత ఈ మొదలైనవాటి తరువాత ఆదియుండును. పెంతెకోస్తు వర్తమానము యొక్క మూతను ఈ దినమున మనము మాట్లాడుచ్నుది. ఆయన భూమిమీద నున్నపుడు ఏకార్యములను చేసియున్నాడో అదే కార్యాలు చేయుచు

క్రీస్తు యొక్క స్వంత ఈ పరిచర్య ఆయన ప్రజల మధ్య అవతారమెత్తినది. ఆయన శరీరములో ఆయన యొక్క భాగమైన వధువు ఒక భర్త, భార్యవలె. లేక రాజువలె, రాణివలె పెళ్ళివేడుక జరుగక మునుపు , కొంచెము ముందుగా అవే కార్యాలను చేయుచుండును.

11 ఈ వారములో ప్రభువు చిత్తమైతే, ఇక్కడే ఎంబెసీ హోటల్ నందు మన సేవా కార్యక్రమములో దానిపైన మాట్లాడ ఆశపడుచున్నాను. దీనత్వముతో నేనది చేయుట వలన ఒక విధంగా పరిచయం చేయాలనుకుంటున్నాను. అది మనము నివసిస్తున్న, కాలము ఘడియలో ఏదారిన వెళ్ళవలెనో ఒక వ్యక్తి ఎరుగక పోయినట్లయితే, ఏమిచేయాలో లేక ఎలా త్రిప్పాలో ఎరుగక పోతే, నీవు-నీవు యిక విశ్వాసము ద్వారా నడచుట లేదు. నీవు ఊహిస్తున్నావు. నీవు అనుకొనుచున్నావు. అనుకొనుచున్నావనగా అర్థం "అధికారకంగా హక్కులేకుండ ముందంజవేయుట"యౌతుంది. కాబట్టి, ఈ ఘడియలో ఏమిజరుగునని దేవుడు చెప్పెనో, దాని నిజమైన అధికారపు హక్కు మనకు లేకుండ ఈ ఘడియను మనమెట్లు ఎదుర్కొన గలము? మనమది ఎదుర్కొనవలసియున్నది. ఆయన వాక్యములో విశ్వాసముంచుట ద్వారా ఇవుడు జరగవలసిన సంగతులు ఎరిగి ఎదుర్కొనవలసియున్నది. మరియు దేశము యొక్క పరిస్థితులు ప్రజల యొక్క పరిస్తితులు, సంఘము యొక్క పరిస్థితులు మొదలగునవి ఎరిగి ఎదుర్కొనవలసి యున్నది.

12 మనమది ఎరుగవలసియున్నది. తరువాత దానిని ఎదుర్కొనుటకు ఏలాగు నడువ వలయునో అదీ ఎరుగవలసియున్నది. అది ఏవిధముగా చేయవలెనో నీకు తెలియక పోతే నీవు-నీవలా అనాలోచితముగా (మనం పిలిచినట్లుగా) చేయుదువు ఎగిరి దూకుట, అది యిక్కడే యుందనుకుంటున్నాను; అదనుకుంటున్నాను, యిదనుకుంటున్నాను; మరియు "అలాగుండును" అని నీవుండెదవు. అయితే మనము అది చేయుటకు దేవుడు అంగీకరించడు. ఆయన ఈ దినమును గూర్చి ఏమిచెప్పియున్నాడో అది మనము తెలుసుకోవాలని ఆయన ఆశపడుచున్నాడు, తరువాత దానిని విశ్వాసము ద్వారా ఎదుర్కొనవలయును, ఎందుకనగా అది ఆ విధముగా యుండునని ఆయనే చెప్పియుండెను. తరువాత నీవు సత్యమందున్నావని మేము తెలుసుకుంటాము. ఎందుకనగా దానికై, నీవు ఒక వ్యక్తి మాట తీసుకొనలేదు

కనుక. మనము ఏమిచేయవలసియున్నదో అట్టి ఆయన వాక్యమును నీవు పొందుకున్నావు. మనయొక్క పరలోకపు తండ్రి ఈ వారములో దీనిని మనకనుగ్రహించునని మనము ఆశపడుచున్నాము.

13 కొన్ని క్షణాల క్రితము టూసన్‌కు వచ్చుచుండుటను గూర్చి, నేనేమిచెప్తున్నానో, నేను నిలిపి వేసినందుకు నన్ను క్షమించండి. నాకు నేననుకున్నాను. అది నా బ్రతుకు యొక్క అంతమని అనుకున్నాను. ఆ ఉదయం, ఆ దర్శనములో జరిగిన పరిస్థితి యొక్క దెబ్బకు ఏమనుష్యుడు నిలవలేదని నేననుకొన్నాను. ఇంటియొద్ద షుమారు పదిగంటలు సమయమది. దాని తరువాత బ్రతుకలేరు. ఎందుకు? –నేను టూసన్‌కు వచ్చుచుంటిని. నా భార్యకు, – బిడ్డలకు నేను వెళ్ళిపోయిన తరువాత, అతనితో నివాసముండుటకై, నా కుమారునితో ఏర్పాట్లు చేయుచుంటిని ఎందుకనగా అది నా జీవిత అంతము అని అనుకున్నాను. నేను ఫీనిక్స్‌లో ఉన్నాను. జరుగకముందు ఆ మనుష్యుడు కూటములలో నున్నాడు. నేను అది ఏవిధంగా జరుగునో మీకు తెలియజెప్పాను.

14 సరే. దాని తరువాత కొద్దినెలలకు, నేను సెబినో కొండలోయకనుమపైన యున్నాను. అది టూసన్‌కు కొద్దిగా ఉత్తరం . ఒక ఉదయం ప్రార్థించుకొనుటకై పైన నేనక్కడయున్నాను. నేను ప్రార్థించుచున్నపుడు, నాచేతులు పైకెత్తి “తండ్రీ! ఏవిధంగానైనా నీవు నాకు సహాయము చేయమని, నేను నీకు ప్రార్థిస్తున్నాను. యిపుడు నేనెదుర్కొనుచున్న ఘడియకు నాకు బలము అడుగుచున్నాను. ఇక్కడ భూమిమీద నాపని సంపూర్తియైనట్లయితే, ఆలాగైతే, నేను నీయొద్దకు రావసియున్నది. వచ్చుటకు నేను విముఖత చూపుట కాదు. నీవు నాకుంటుంబమును జాగ్రత్త తీసుకుంటావని నాకు తెలుసు. నేను–నేనుఈ ఘడియకు బలము కొఱకై అడుగుచున్నాను. అని అడిగాను. ఒకటి నాచేయిని తగిలినది.

15 ఇపుడు, రేడియో వినుచున్న వారు మీరు, నేను చెప్పినది ఇది వింతగా ఉండవచ్చును. అయితే అది అది సత్యము! దేవుడు నాతీర్పరి.

16 నా చేతిలో నేను చూచుకున్నాను. ఒక కత్తి ఉన్నది. పట్టుకొనే భాగమునకు ఒర యున్నది. పిడిభాగము ముత్యముతో చేయబడినది. పిడిభాగము ఒక విధంగా బంగారము పొదిగినట్లుగా కాన్పించినది. కత్తి అంతా తలుక్కుమని మెరసినట్లుగా

యున్నది. ఓ, ఒక విధంగా పసుపువర్ణముగా లేదా సూర్యునిలో మెరుస్తున్నట్లుగా యున్నది.

17 దూరంగా పర్వతపు శిఖరముపైన; అది షుమారు ఉదయం పది లేక పదకొండు గంటలయినది. (నేను నా సరియైన మనస్సుతోనే నున్నట్లుగాభావిస్తున్నాను.) మీరు ఊహించవచ్చును. మైళ్ళమైళ్ళదూరంలో ప్రజలు లేకుండ నీ చేతిలో కత్తితో అక్కడ నిలబడియుండుట ఆలోచించు!. నేనది తాకితిని. కత్తిమొనను ముందు వెనుకకు త్రిప్పాను. ఎందుకని? అది కత్తి.

18 నేను చుట్టూరా చూశాను. "అరే. అది ఏలాగు జరిగినది? ఇక్కడే, ఇక్కడే నేను నిలబడియున్నాను. యిక్కడే మైళ్ళ మైళ్ళ దూరములో ఎవ్వరూలేరు. అది ఎక్కడనుండి వచ్చినది?" నాఅంత్యకాలమని ప్రభువు చెప్పుట కాబోలు అని నేను – నేననుకున్నాను.

ఒక స్వరము పలకబడి చెప్పెను. "ఇది ప్రభువు యొక్క ఖడ్గము" అని.

19 "సరె. ఒక ఖడ్గము ఆలాగైతే యిది ఒక రాజుయొక్క, ఒక యోధుని యొక్క ఖడ్గము" అని అనుకున్నాను. ఇంగ్లండులోను మరియు ఇతర స్థలాలలో అదెలాగు వాడెదరో మీకు తెలుసా! "అది, ఒక యుద్ధవీరుని కొరకు అదియుండునది" అని నేననుకున్నాను. మరియు నేను తలంచాను. "ఓహో. బహుశా, ప్రజలపైన నేను చేతులు పెట్టవలెనేమో లేక...అన్ని విధములైనవి నేను తాకాను...మానవ మనస్సు అంతా అంతా కలగలుపులు చేయును. ఔనా! మీకు తెలియదు. మనమనసు సంకుచితమైనది. ఆయన అగమ్యగోచరుడు. కాబట్టి నేనలా ఉండగా... అది నా చేతులో నుండి వెడలిపోయినది. అదెటు వెళ్లినదో నాకు తెలియదు. ఆలా కనబడకుండబోయినది. ఎందుకు? ఆత్మ సంబంధమైన వాటిని ఒకవ్యక్తి కొద్దిగా నైనా అర్ధంచేసుకొనకపోతే, నీవు – నీవు ఆలాగు తికమకలైపోతావు. అక్కడే నిలబడి, ఏం జరిగినదా యని ఆశ్చర్యపడతావు.

20 ఆయన చెప్పాడు "దర్శనము నీ అంత్యకాలము కాదు. అది నీ పరిచర్య కొఱకైనది. ఖడ్గము వాక్యమై యున్నది. ఏడుముద్రలు తెరువబడతవి. మర్మములు..."

21 అది జరిగిన రెండు వారముల తరువాత, లేక రెండు నెలల తరువాత, అది జరిగినపుడు, అటు తరువాత నేను కొందరు స్నేహితులతో పర్వతంపైన యున్నాను. మీరు యిక్కడ నిలబడియుండుట ఎంత స్పష్టమో, అంతస్పష్టముగా ఏడుగురు దూతలు పరలోకమునుండి క్రిందకు దిగివచ్చారు. పర్వతాలలోని రాళ్ళు దొర్లుకుంటూ కొండలక్రిందకి వచ్చినవి. మరియు - మరియు అక్కడ ప్రజలు నిలబడి వారు కేకలు బెడతూ వెళ్తున్నారు. మీకుతెలుసా! ప్రతిచోట దుమ్మ్ములేచి పోతున్నది. అది ఆలాగైనపుడు "నీయింటికి తిరిగి యిపుడు వెళ్ళుము. ఇపుడు, ప్రతియొక్క దూత ఏడు ముద్రలలోని ఒక్కొక్క ముద్రయౌతుంది" అని ఆయన చెప్పాడు.

22 అది, అది టేపుమీద నున్నది. ఒక విధంగా వ్యాకరణం చేయబడి అది చేయబడుతుంది. చాలా త్వరలో పుస్తకమౌతుంది. మీకు తెలిసినట్లుగా నా వ్యాకరణము బాగుగా ఉండదు. ప్రజలకది అందదు...నన్ను ప్రేమించే మీకైతే నా వ్యాకరణమునుబట్టి నన్ను ఏలాగు అర్థం చేసికొంటారు. అయితే, ఒక వేదాంత పండితుడు నాకై దానిని వ్యాకరణీకరిస్తున్నాడు. దానినంతా తీసుకొని... దానిని ఒకవేళ నేను పొరపాటుమాట అక్కడ చెప్పవచ్చును. చివరకు నాకది తెలియదు. కాబట్టి ఒకరు నవ్వటం నేనువిన్నాను. కనుక ఆ "వ్యాకరణము చేయుట" సరియైనది కాదని నేనూహిస్తున్నాను. కాబట్టి డచ్‌మన్‌వలె నా భావమేదో అది తీసుకోండి. నేను చెప్పినది కాదు. నిజం.

23 ఇపుడు కేవలం ప్రకటన ముగింపునకు మూడునిముషాలని నేను చెప్పాను.

24 ఇపుడు బయట రేడియో ప్రాంతములందున్న ప్రియమైన వారలగు మీరు! ఇక్కడ సభికులలో వ్యాధులతో అక్కరలతోనున్న మీరు! రోగుల నిమిత్తమై ఈ ప్రార్థన పలుకు మనము చెప్పుచుండగా మీరు ఒకరిపైన ఒకరు చేయి పెట్టుకుంటారా? సంఘమునకు ఆయన ఆఖరి ఆజ్ఞ యేసుచెప్పెను, "నమ్మిన వారి వలన ఈ సూచకక్రియలు కనబడును" అని. "వారివలన" నమ్మిన వారివలన "వారు రోగులమీద చేతులుంచినపుడు వారు స్వస్థతనొందుదురు.

25 ప్రియమైన పరలోకపు తండ్రీ! ఈ దినమున మేము బిడ్డలవలెయుండి నీవేమని చేయమని చెప్పితివో దానికి మేము విధేయులమౌతున్నాము. ఈ అన్ని టెలిఫోన్

విన్నపముల పైన మేము చేతులు పేడుతున్నాము. అక్కడ దూరప్రాంతములోనున్న వారు వారెటువంటి అక్కరతో నున్నారో, వారే బాధతోనున్నారో నీవు వారిని చూచుచూన్నావు. ఇక్కడ ఎవరు అక్కరతో బాధతో నున్నారో వారినీ, నీవు చూచుచున్నావు. ప్రియమైన దేవా! "నమ్మినవారి వలన ఈ సూచకక్రియలు కనబడును; రోగులమీద వారు చేతులుంచినపుడు, వారు స్వస్థత పొందుకొందురు" అని నీవు పలికిన నీ వాక్యముపై నున్న ఈ విశ్వాసముతో వారిని నీకు అప్పజెప్పుకొనుచున్నాము. ప్రభువా! అది అనుగ్రహించుము. యేసు క్రీస్తునామములో. ఆమేన్ (టేపుమీద ఖాళీ-సంపా.)

(మొదటి రేడియో ప్రసారమును సహోదరుడు బ్రెన్‌హం గారు ముగించిరి. సంపా.)

☆☆☆☆☆☆☆

26 సహోదరా! షకారియన్ ధన్యావాదాలు మీకు! అక్కడ రేడియో ప్రాంతములందున్న కొంతమంది మన స్నేహితులతోను, యింకా ప్రస్తుతమందు యిక్కడున్న వారితోను కలసి మాట్లాడుటకు ఆకాశవాణి ప్రసారము యొద్దకు మరల వచ్చుట, నిజంగా ఘనమైన తరుణమైయున్నది.

27 రేపు మధ్యాహ్నం ప్రార్థన చేయించుకొనుటకై ఎంబసీ హోటలుకు మీరు వచ్చుటకై మేము నిజంగా ఈ ఆహ్వానమును మీకై విస్తరింప జేయుచున్నాము. అది మాత్రమేకాదు. పాపులుగా యున్న వారిని, ఎవరైతే తప్పి పోయారో అట్టివారినికూడా తీసుకురండి. మనకు, రోగులకు మాత్రమే ప్రార్థనయుండినట్లయితే, దేవుడు ఆలాగు గొప్ప అద్భుతాలు కొనసాగించుట మనము చూచెదము. అయితే అది రెండవ విషయం. రక్షించబడుట ప్రాముఖ్యమైన విషయమైయున్నది. దేవుని ఆత్మతో నింపబడుట ప్రాముఖ్యమైన విషయం. దానినే నేను యిక్కడ కొద్ది క్షణాలు మీతో మాట్లాడబోవుచున్నాను. దేవుని ఆత్మవలన మనమెలా సరిపోయేంతగా నింపబడవలెనో, అదీ నేను మాట్లాడగోరుచున్నాను.

28 సహజంగా, దైవిక స్వస్థత ప్రజల గమనమును ఆకర్షించును. మరియు దేవుని సన్నిధికి వారిని తీసుకొని వచ్చును. దేవుడు అలాటిది ఒకటి చేసినపుడు వారెరిగినది ... సరే అది అర్థం కాదు. అది ఏలా జరిగినదో యాంత్రికంగా మనం

చూయించలేము. దేవుడే ఆయన యొక్క ఘనమైన మార్గమున దానిని చేయును. అప్పుడది మానవ గ్రాహ్యానికి మిన్నయిన చేయగలయొకటి, ఒకచోట శక్తి యొక్క సన్నిధియున్నదని ఎరుగునట్లు; ప్రజల గమనమును అది ఆకర్షించును. అది ఎరుగునట్లు చేయును. దేవుని గొర్రెపిల్లవైపు వారు చూచునట్లుగా చేయును. అది ఎల్లపుడు కూడ దైవిక స్వస్థత ఆలాగుచేయును. నీకు చెప్పబడినది మరియు నాకై నేను నమ్ముతున్నాను. మన ప్రభువు పరిచర్యలో షుమారు నూటికి అరవై, డెబ్బై, పాళ్ళు మధ్య మన ప్రభువు పరిచర్య దైవిక స్వస్థతపైనే యుండెను. ప్రజలను ఆకర్షించుటకై అది ఆయన చేశాడు. తరువాత వారు అక్కడున్నపుడు, "నేను ఆయనని మీరు నమ్మనట్లయితే, మీ పాపములోనేయుండి మీరు చనిపోవుదురు". అని ఆయన చెప్పెను.

29 ఇపుడు, ప్రజలకు ప్రభువైన యేసును చూచునట్లుగా వారిని తెచ్చుటకు, దైవిక స్వస్థత ఒక ఘనమైన ఆకర్షణ పత్రము. డాక్టర్. యఫ్.యఫ్. బోస్‌వర్త్, మీలో అనేకులు అతనికి స్నేహితులు. అతనిని ఎరుగుదురుకూడా. ఒక యౌవన సేవకునిగా అతని పరచర్య నాకెంతో ఆదర్శము. నా కూటములు, నేను ప్రారంభించాను. నేను సహోదరుడు బోస్‌వర్త్ యొద్దకు వెళ్ళాను. దైవికస్వస్థత గూర్చి అతడిలాగు చెప్పెడివాడు. "దైవికస్వస్థత" అది యిపుడు యొక మోటు వివరణయౌతుంది. "దైవికస్వస్థత" చేపగాలమునకు తగిలించిన ఎర అని అన్నాడతడు. "నీవెప్పుడు చేపకు గాలాన్ని చూయించవు. దానికి నీవు ఎరను చూపుతావు. తరువాత, అది ఎరను తీసికున్న తరువాత గాలములో చిక్కుకొనును", అని అన్నాడతడు. కాబట్టి అదే మనముచేయుటకు ప్రయత్నించునది. అది మన మనము... ప్రజలను ప్రభువైన యేసుక్రీస్తునొద్దకు తీసుకొని వచ్చుటే మన యొక్క ఉద్దేశ్యము. ఆయన నిన్న, నేడు యుగముగములు ఒక్కటేరీతిగా ఉన్నాడు. కాబట్టి గతించిన దినాలలో ఆయన స్వస్థపరచువాడైనట్లయితే, ఈ రోజూ ఆయన స్వస్థపరచువాడే.

30 అక్కడ రేడియో ప్రాంతములలోనున్న రోగులకు నేను ప్రార్ధన చేయకముందు కొద్దిగా వ్యక్తిగత సాక్ష్యము. అది కొద్ది దినాల క్రితము; ఎక్కడైతే ప్రభువు దూత

క్రిందికి దిగివచ్చెనో, ఆ పర్వతాలపైన నేను కూర్చొనియున్నాను. అక్కడ పదిహేను లేక ఇరువది మంది సహోదరుల యెదుట గంభీరమైనది యొక సంఘటన జరిగినది. ఒక గొప్ప వెలుగు తోకచుక్కవలె ఎగురుతూ వచ్చినది. పర్వతాల చుట్టూరా ప్రేలిపోయినది. నేలచుట్టూ రెండు వందల అడుగులు లేక యింకా ఎక్కువ దూరం రాళ్ళు చిమ్ముకుంటూ చెట్లు శిఖరము నరికివేసినది. సాక్షాత్తూ దాని క్రిందనే నేను నిలబడియుంటిని. అది సంభవించక ముందు కొద్ది క్షణాలక్రితమే నేను వారితో చెప్పాను. అది అక్కడ యుండునని మరియు ఏమేమి జరగబోతుందని విశదంగా వారికి చెప్పాను. అది ఆ దినమునకు ముందు చెప్పబడినది. వీరందరుకూడా వారికి వారు తప్పించుకొనుటకై ట్రక్కుబండ్ల క్రిందకు తదితరమైన వాటి క్రిందకు పరుగులు తీశారు. ఏమి జరిగినదో వారికి తెలియదు. ఆ తరువాత వెంటనే ఏమి జరుగునో ఆయన మాట్లాడి చెప్పాడు.

31 ఆయన ఎక్కడైతే అగుపించాడో, అక్కడున్న ఒక రాయిపైన కూర్చున్నాను. నేను - నాకు మిన్నిసోట నుండి వచ్చినటువంటి స్నేహితుడు మాతో ఉన్నాడు. అతనివారు, ఈ ఉదయం యిక్కడేయున్నారు. బహాశా యిక్కడ, మరో అంతస్తులలో ఉన్నారేమోనని నేను ఖచ్చితంగా చెప్పలేను. అది, అతడు డోనావాన్ వేర్ట్స్. ఒక మంచి యౌవన కుర్రవాడు. ఒక లూథర్ నమ్మకంలో యుండి, ఈ మధ్యనే తన జీవితాన్ని క్రీస్తుకు అర్పించుకొని, ఆత్మతో నింపబడినవాడు. చాలా దీనుడైన జర్మను అబ్బాయి. షుమారు ముప్పయి సంవత్సరముల వయస్కుడు, కుటుంబీకుడు, ఇద్దరు లేక ముగ్గురు బిడ్డలున్నారు. మూడు నాలుగు వందలమంది ఎక్కడైతే మా యిరుగు పొరుగుగా, అక్కడ టూసన్‌కు, నాతో ప్రక్కనేయుండుటకై వచ్చారో, ఇతడు, అక్కడేటూసన్‌కు, అక్కడ నాతో ప్రక్కనుండుటకై కదలివచ్చాడు. కనుక అతడు ....

32 ఆలాటివారు యిరుగుపొరుగుగా ఉన్నందుకు నేను సంతోషంగా ఉన్నాను. వారు అక్కడ దక్షిణ ఆఫ్రికానుండి చుట్టుప్రక్కల నుండి నన్ను వెంబడించి నాకు దగ్గఱగా వుండుటకు... నాతో ఉండి, ప్రభువు ఆనందాలు ఆనందించుటకు వారు నావెంట వచ్చారు

ఎంతో దీనుడగువాడు. అతని నెక్కువగా నేను గమనించలేదు.

33 కారణము, నేను ఎరిగినవారు, నాతో కూడా వుంటున్నవారు నా స్వంత సహోదరుడు, సహోదరిలాటివారు. నేను వారిని గమనిస్తాను. వారు దారితప్పుతున్నారు అని నేను భావించినట్లయితే, వారిని ఒక ప్రక్కకు తీసుకొని వెళ్ళి, వారితో మాట్లాడుతాను. ఎందుకనగా నేను వారిని ప్రేమిస్తున్నాను. మనము మహిమలో కలసి నివసింపగోరుచున్నాము. మరి కొన్నిసార్లు కూటములలో, నేను మీతో బహుశా కఠినంగా మాట్లాడానని నీవనుకొనవచ్చును. అది దానివలన కల్గినది కాదు. అది నేను నిన్ను ప్రేమించలేదని కాదు. అది నా హృదయములో నుండి వచ్చినది. ఎందుకంటే నేను - నేను... అది ఒకే విధంగా యుండవలసియున్నది దేవుని సేవించు ఒకేఒక మార్గమున్నది. అది...మనయొక్క ఆలోచనలు ఏమైయున్ననూ, ఆయన మార్గములోనే మనం నిలబడవలసియున్నది. ఆయన మార్గము!

34 నేను డోనావాన్‌ను గమనించాను. అతని చెవి కుడిమొన, బహుశా దానికొలతకు మూడురెట్లు ఉబ్బిపోయి చాలా ఎర్రగా ఉన్నది. సరే. మేమిక్కడున్నామో ఎడారిలో కొన్ని  కొన్ని దినములు ఉండుటవలన అని అనుకున్నాను. బహుశా మేము అక్కడ యుంటిమి కనుక, అతని చెవిలో ఒక నాగజముడు ఉందనుకున్నాను. అయితే, అతని చెయ్యిపట్టుకొన్నందున, అది కాన్సర్ అని నేను తెలుసుకున్నాను. కాబట్టి, నేను "డోనావాన్! నీకు అది ఎంతకాలము నుండి... నీచెవిలో ఉంది?" అని అడిగాను. - నేనెరుగనట్టుగనే అలా అతన్ని కదిలించాను."డోనావాన్! అది అక్కడ ఎంతకాలము నుండి ఉన్నది?" అని నేనడిగాను.

"సహో, బ్రెన్‌హాం! షుమారు ఆరుమాసముల నుండి" అని అతడు చెప్పాడు.

నేనడిగాను. "ఎందుకని నీవు నాతో తెలుపలేదు?"

35 అతడు చెప్పాడు. "ఓ. నీవు చాలా పని తొందరదలోయున్నట్లుగా యున్నావు కదా అని!." ఇలా చెప్పాడు. "నేనది చేయదలచుకోలేదు". ఇంకా అన్నాడు, "బహుశా ఒక సమయమందు ప్రభువు నీకు తెలియజేయునేమోనని నేను అనుకున్నాను" అని చెప్పాడు.

కాబట్టి " అదే మిటో నీవు గ్రహించావా?" అని నేనడిగాను.

"నాకొక మంచి ఆలోచన ఉంది" అని చెప్పాడు.

"అది మంచిదే" అని నేనన్నాను.

36 రెండవ ఉదయం. ఆ అబ్బాయి చేయి చేతితో పట్టుకున్నాను. రెండవ ఉదయము, అతని చెవిపైన మచ్చకూడాలేదు. అదంతా సంపూర్తిగా పోయినది.

37 కాబట్టి చాలాసార్లు మనము త్రోసికొని పోతాము. మనము ఇది అదీ లేక చూశారా, అది, పొందుటకై ముందుకు నెట్టుకుంటూ ప్రయత్నాలు చేస్తాము. "ఈ సూచకక్రియలు విశ్వాసిని వెంబడించును" అది అది " వారు రోగులు కొరకు ప్రార్ధనచేసినట్లయితే" అని చెప్పుటలేదు. "వారు రోగులమీద చేతులుంచినపుడు వారు స్వస్థత పొందుదురు". మనమేమి చేయుచున్నామో, వాటిలో మనకై మనకు విశ్వాసము కల్గియుండవలసియున్నది. మంచిది.

38 బహుశా డోనావాన్ యిక్కడుండియుండును. అతన్ని మీరు కలవండి. అతడిక్కడే ఉంటాడు. ఏదోయొక అంతస్తులో ఈ ఉదయం అతడు యిక్కడ ఉంటాడు. మీరు అతన్ని కలవండి. సాక్ష్యం అతనికి తెలుసును.

39 ఇక నేనేమి చెప్పగలను? లూకా లేక యోహాను వారిలో ఒకరు చెప్పారనుకుంటాను. భూలోకమైనను చాలదని... ఈ కడవరి దినములలో ఆయన ప్రజల మధ్య ఏమేమి చేసెనో వ్రాయబడిన యెడల, అనగా ఏ ఏ విధముగా వ్యాధిగ్రస్తులు స్వస్థతపొందియుండిరో, త్రాగుబోతులు విడుదల పొందియుండిరో, వేలవేలమంది అన్ని విధములైన వ్యాధి బాధలతో నున్నవారు ఏలాగు విడుదల పొందారో మొదలైనవన్ని వ్రాయబడిన యెడల, లోకములోని గ్రంధములన్ని చాలవు.

40 రేడియో ప్రాంతములందున్న, వారగు మీరు, యిక్కడున్నవారుకూడా. ఇక్కడ మేముయుండినప్పటి నుండి, నిర్విరామముగా ఈ ఉదయం మ్రోగుతున్న ఫోన్ ద్వారా వచ్చిన అనేకములైన విన్నపములను యిపుడు యిక్కడ నేను పట్టుకుంటున్నాను. మేము నూటతొంబై ఆరు మేము మేమిక్కడున్నప్పటి నుండి, ఫోన్ ద్వారా, ఈ ఉదయం విన్నపములు వచ్చినవి. కాబట్టి, మనమిపుడు, ప్రార్థనలో ఒకరికొకరము ఏకీభవిద్దాము... అక్కడ దూరప్రాంతమున, మీరు ఎక్కడున్నప్పటికి మీరు విశ్వాసులైనట్లయితే ఒకరిపై ఒకరు చేయిపెట్టుడి. కానట్లయితే మీ చేయిని బైబిలుపైన లేదా అక్కడున్న ఒకదానిపైన పెట్టుడి. మనము ఇక్కడ మరియు అక్కడ ప్రార్థిస్తున్నపుడు ఆలాగు చేయుడి.

41 ప్రియమైన పరలోకపు తండ్రీ! వేలవేలమందిలో ఒకరుగా కేవలం డోనావాన్ వీర్ట్స్ యొక్క చిన్న సాక్ష్యం. ప్రభువా! నీవెంతో కటాక్షము గలవాడవు... ఇక్కడయున్నవారిని, రేడియో ప్రాంతమందున్నవారిని వారి హృదయాలును నీవు తొంగిచూడమని నేను ప్రార్థన చేస్తున్నాను. వారు, వారిలో ప్రతి యొక్కరు స్వస్థత పొందుదురుగాక!. కీడు వారిని విడిచిపెట్టునుగాక. వారియొక్క ప్రతి బాధనుండి వారు విడుదల నొందుదురుగాక! తండ్రీ! అనుగ్రహము చూపుము. నీ కుమారుడైన యేసుక్రీస్తు నామములో అది మేమడుగుచున్నాము. ఆమేన్. "ప్రభువా ధన్యవాదములు మీకు...." ( టేపుమీద ఖాళీ - సంపా.)

(రెండవ రేడియో ప్రసంగమును సహోదరుడు బ్రెన్‌హాంగారు ముగించిరి-సంపా.)

☆☆☆☆☆☆☆

42 మంచిది. ఈ ఉదయం ఇక్కడ పైకి నేను రావడం ఇది ముడుసార్లు. షుమారు పండ్రెండు, పదనాలుగు లేక మరికొద్ది నిముషాలో భవనాన్ని ఖాళీ చేయవలసియున్నదని తెలియజేయడమైనది. యాజమాన్యం వారు అడిగారు. అక్కడ మరొక్క అంతస్తులో ఎవరున్నారో, వారికి భోజనం వడ్డించబడదు అని అన్నారు. మన భోజనము పొడిగించబడినది. మనకు అనేకములైనవియున్నవి, మీకు తెలుసా! కాబట్టి, మనమెంతో ఎంతో ఆనందముగా ఉన్నాము. ఈ ఘనమైన ఆత్మసంబంధమైన తినుబండారాలు రుచిగల సునాద సంవత్సర కూటములకై ఈ ఉదయం ఈ మంచి సముదాయ ప్రజలను బట్టి నేనలా పిలుస్తున్నట్లుగా, యుంటానన్నాను.

43 మరలా మనకున్న కూటములు రేపు మధ్యాహ్నాం, అక్కడ ఎంబసీలో కూటముంటున్నది. నేను గుర్తింపు - చేయగోరుచున్నాను. అక్కడ వ్యాధిగ్రస్తుల కొరకు మేము ప్రార్థన చేయుదుము మరియు దేవుడు మనలను కలసికొనునట్లుగా ఎదురుచూచుచున్నాము. నేను, నా పరిచర్య భాగాన్ని పెట్టుటకై నేను వచ్చాను. ఈ కూటములలో మనము చేయగల్గిన దానంతటితో జయప్రదమగునట్లుగా, నా భాగమును నేను చేయుదును. ఇది మన కూటములు కనుక, జయము పొందుట అనికాదు. అయితే, యేసుక్రీస్తును ప్రజలు తెలుసుకొనుటయను విజయము. అదీ విజయము అదియౌతుంది. అది, ఎటువంటి కూటములైనా, మనమెంతగా దేవుని స్తుతించామని కాదు; ఆయన ఎన్ని ఘనకార్యాలు చేసియుండుట మనం చూశామని

కాదు; ఆత్మద్వారా ఎన్నిసార్లు ఆయన మనతో మాట్లాడని కాదు. ఇంకా మొదలైనవి చేశామని కాదు. ఒకటి సంపూర్తి చేయబడకపోతే, రాజ్యములోకి కొన్ని ఆత్మలు తీసుకొని రాబడకపోయినట్లయితే!

44 మనము – మనమిపుడు జీవించు దినములను గూర్చి యిప్పుడే సహోదరుడు షకారియన్ ఒక – ఒక నిజమైన వివరణ యిచ్చియున్నాడు. నేను నిజంగా నా నిండైన హృదయంతో అది నమ్ముతున్నాను. మనము కేవలం ముగింపు కాలములో ... కేవలం సాయంత్రపు చాయలలో జీవిస్తున్నామని నమ్ముతున్నాను. సూర్యుడు ఎంతో ముందుకు వెళ్లిపోయాడు. ఈ దినమున జరుగుచున్నటువంటి సంగతులు మనము చూస్తున్నపుడు, మరొక తరము ఏమి తీసుకొని వచ్చునోనని చెప్పుట కష్టమైన పనియౌతుంది. కొద్ది దినాల క్రితం...

45 లోపలనున్న యొకదానిని మీకు యివ్వనీయండి. నేనెక్కడ నివాసముంటున్నానో, అక్కడ పాటశాలలను గూర్చి ఆరిజోనా అంతటా విశ్లేషణము ఒకటి వారు చేశారు. వారు చిన్న పిల్లలకు వారికి తెలియకుండానే మానసిక పరీక్ష పెట్టారు. ఏంటి అని ఊహగా తెలుసుకొనుటకు పెట్టారు. ఉన్నత పాఠశాలలోను, మరియు వ్యాకరణ పాటశాలలోను కలిపినట్లయితే నూటికి ఎనబైపాళ్ళు పిల్లలు మానసిక రుగ్మతతో బాధపడుచున్నారు. వారిలో నూటికి డెబ్బయి మంది టెలివిజన్ చూచేవారు. చూశారా! దురాత్మలను వారు అలా మనపైకి వదలివేశారు. మరి, మనకు తెలియదు... అదెందుకు వచ్చినదో నీవు ఆశ్చర్యపడతావు. దానికి వ్యతిరేకముగా దేవుని స్వరము అరచుచుండుట నీవు వినగలవు. అయినను మనము – మనము యిక్కడ దానిలోనికిమెలికలు వేసికున్నాము.

46 మిమ్ములను అదరుగొట్టునది యొకటి మీతో చెప్పనీయండి. చూడండి. "ప్రభువా, ప్రభువా అని నాతో చెప్పువారందరు లోపల ప్రవేశించరు. అయితే నా తండ్రి చిత్తము ఎవరు చేయుదురో వారు ప్రవేశించుదురు". అయన చిత్తము ఆయన యొక్క వాక్యము. మనమెంతగానో ఎల్లపుడూ భక్తి పూర్వకంగా ఉంటాము. మంచి సమయం కల్గియుంటాము. మనకున్న ఈ కూటములలో, కేకలు బెడుతూ, గెంతులు వేస్తూ మనముంటాము. నేనుకాదు – నేను విమర్శకునిగా ఉండాలని అనుకొనుటలేదు. అయితే నాకొకటి యున్నది.– దేవునికి నేను చేయవలసిన

విధియొకటిఉన్నది. ఆ విధి యేదనగా, నేను ఆయన యెడల నమ్మకముగా ఉండుట, ఆయనేమని చెప్పాడో అది చెప్పుటయేయౌతుంది. నేను-నేను. నాయొక్క ధృఢవిశ్వాసమును సహించినటువంటి కాలిఫోర్నియా సర్వసభ్య సమావేశమునకు, నేను నిజంగా కృతజ్ఞుడనై యుంటున్నాను. నా ధృఢవిశ్వాసమును నేను మాట్లాడకపోతే, నేను వేషదారినౌతాను, మరియు యిపుడు మీ యెడల కూడా యదార్ధవంతునిగా నేనుండను. నేను మీ యెడల నమ్మకస్తునిగా యుండకపోతే, దేవుని యెడల ఏలాగు నేను నమ్మకస్తుడనౌతాను. ఎందుకనగా మిమ్ములను చూచుచున్నాను, మీతో మాట్లాడుతున్నాను. పరంపర, మనము దేవుని యెడల కూడా చేయవలసియున్నది. అయితే మనము నిజముగా ఒకరి యెడల ఒకరము నమ్మకంగా యదార్ధంగా ఉండవలసియున్నది. మనము నిజంగా ఒక భయంకరమైన కాలంలో ఉన్నాము. నీవు నిలిపితివా...

47 చిన్న వివరణను నీకు యివ్వనా! 'ప్రభువా, ప్రభువా' అని పిలచువారందరూ అందులో ప్రవేశించరు. అయితే, నా తండ్రి చిత్తము చేయువారు మాత్రమే ప్రవేశించెదరు. యేసు భూమిపైనున్నపుడు యిలాగు చెప్పియుండెను. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని. ప్రతి వాక్యము వలన జీవించును. ప్రతియొక్క వాక్యమువలన జీవించునది. ఏదో యిపుడు, అప్పుడుకాదు. వాక్యము వలన, ప్రతియొక్క మాట వలన జీవించును.

48 దేవుని ద్వారా... దేవుని యొక్క ఆజ్ఞలలో ఒక్క మాటను అనుమానించుటవలన, మరణము, దుఃఖము, ప్రతివ్యాధి, గుండెజబ్బులకు అది కారణమాయెను. ఒక్క దేవుని మాటను తప్పుట వలన, ఒక్క వాక్యమునుతప్పుట వలన ఆలాగున జరిగెను. "తప్పక", నిజముగా అను మాటను అపనమ్మకపడుట వలన మానవాళిని అతడు మరణమునకు తీసికొని పోయినట్లయితే! అయితే అది జరుగునని ఆయన చెప్పెను. సాతానుడు "తప్పకఅదిజరగదు" అని చెప్పెను. అయితే అది జరిగినది.

49 కాబట్టి దేవుని యొక్క ప్రతిమాటను మనం గైకొనవలసియున్నది. ఒక్క మాటను అనుమానించుట వలన లేక-లేక తప్పుడుగా కట్టుట వలన ఈ బాధలు, తదితరమైనవి మానవజాతికి సంభవించినట్లయితే, దీనినంతటికి వెల చివరకు

ఆయన కుమారుని స్వంత ప్రాణమే యైయున్నట్లయితే? మనం తిరిగి వెనుకకు వెళ్లిపోయి, ఒకదానిని వదలిపెడదామా?

...పిలువబడినవారు అనేకులు ... ఏర్పరచబడిన వారు కొద్దిమంది

...పిలువబడినవారు అనేకులు ... ఏర్పరచబడినవారు కొద్దిమంది.

50 దీని నుండి నేను పాఠమును తీసికొనను. కారణం? మనకు సమయం లేదు కనుక. అయితే ఒకటి మీతో విడచిపెట్టుచున్నాను. మనము ఆలోచన చేద్దాం.

51 పశువులను వారు ఎక్కడైతే సంకరము చేస్తున్నారో అక్కడకు, ఒకరోజు షకారియన్‌తో నేను వెళ్ళితిని. మరియు నేను చూచితిని... ఎక్కడైతే సహోదరుడు షకారియన్ నన్ను తీసుకొనివెళ్ళెనో, ఆ ప్రయోగశాలను నేను చూశాను. ఒక చిన్న ... ఒకలాటి చిన్న సాధనమును, ఒక అగ్గిపుల్లను వారు ఎద్దు రేతస్సులో ముంచిరి. ఆ రేతస్సు యొక్క ముద్దను తీసి, దానిని ఈ గ్లాసుక్రిందపెట్టగా, అది నూరురెట్లు పెద్దదై పోయినది. మరియు ఆ రేతస్సులో, దానిలో చిన్న బీజకణములు ఎగురుతున్నవి. బీజకణము మగదానినుండి వచ్చునదని, అండము ఆడదానినుండి వచ్చునదని మనకు తెలియును. ఇంకా అక్కడున్న రసాయన శాస్త్రజ్ఞునితో "ఆవిధముగా చిన్నదానిని ఎగురునట్లు చేయునది ఏంటి?" అని నేనడిగాను.

అతడు చెప్పాడు. "అవి చిన్న ఎద్దులు చిన్న ఆవులు" అని. గమనిస్తున్నారా? ఆ చిన్నబొట్టులోనా? అని అడిగాను.

"ఆఁ" అని చెప్పాడు.

52 నేనడిగాను "ఆలాగైతే ఆ మొత్తం రేతస్సులో ఒకవేళ, పదిలక్షలు వుండునుగదా"?

" ఓ! ఆఁ!" అని అతడు చెప్పాడు. గమనిస్తున్నారా! నేను దగ్గరగా గమనించాను.

53 ఈ గంభీర విషయం జరిగినపుడు, ఆ పదిలక్షలలో నున్న ఒక్క బీజకణము కొఱకు ఒక్క అండము ఎదురుచూచును. అది ఏ బీజకణము అది, లేక ఏ అండము అదియని ఏ ఒక్కరుకూడా చెప్పలేరు. ప్రకృతి జన్మను నీవు కనిపెట్టినట్లయితే, ...అది కన్య వలన కల్గిన జన్మకంటె అదెంతో మర్మముగా యుంటుంది. ఎందుకనగా

ఈ రేతస్సులో జీవించుటకు ముందుగా నిర్ణయించబడినది ఒక్కటే యుంటుంది. వాటిలో మిగలినవి చనిపోవును. అది మొదట కలసికున్నదికాదు; అది అండముతో మొదట కలిసి జతగా కొనుటకు కలసివచ్చినది. బహుశా, రేతస్సు వెనుకనుండి అండము ఎగురవచ్చును. లేక రేతస్సు మధ్యలోకి రావచ్చును. అండమువలె, రేతస్సు అదేపనిచేయవచ్చును. బీజకణము అండములోకి దోగాడుకుంటు వెళ్ళును. చిన్న తోకలు, దానినుండి రాలిపోతవి. అక్కడే వెన్నుపూస ఆరంభమౌతది. ఆ పదిలక్షల దానినుండి, పెద్ద ముద్దంతటిలో, ఒకటేయొకటి తెలియబడనటువంటి శక్తి ద్వారా నరుడు అగుటకై అది నిర్ణయించబడినది. అయినను, నీవు, 'ప్రతి ఒక్కరు ఒకటిగా నేయున్నారు. ఆ బీజకణములలో ప్రతి యొక్కటి ఒకే విధముగా యుండునట్లుగా యున్నారు. జంతువులలోను ఆవిధంగానేయుండును. మానవులలోను ఆవిధముగానేయుండును. అది అబ్బాయా? అమ్మాయా? ఎర్రజుట్టా? నల్ల జుట్టా? లేక ఏది అనునది అది నిర్ణయించును. అది దేవుని ద్వారా నిర్ణయించబడుతుంది. స్వాభావికంగా వాటిలో అన్ని కూడా ఒకే విధముగా ఉండును. అయితే, బ్రతుకుటకు నిర్ణయించబడినది అందులో ఒకటేఉంటుంది. పదిలక్షలలో ఒక్కటి మాత్రమే! అయినను అన్నియును ఒకే విధముగా యుండును.

54 ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడచినపుడు, ఒకే సమయమందు షుమారు ఇరవై లక్షలమంది విడచిపెట్టారు వారిలో ప్రతి యొక్కరు ప్రవక్త వర్తమానమును విన్నారు. వారిలో ప్రతియొక్కరు అగ్ని స్థంభమును చూశారు; వారిలో ప్రతియొక్కరు ఎర్ర సముద్రములో, మోషేను బట్టి బాప్తిస్మము పొందారు. వారిలో ప్రతియొక్కరు ఆత్మలో – కేకలు పెట్టారు. మోషే ఆత్మతో పాటపాడినపుడు; తంబురలు వాయించి, ఒడ్డున పైకి క్రిందకు మిర్యాముతో గంతులు వేశారు. వారు, వారిలో ప్రతి యొక్కరు ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి. వారు ప్రతియొక్కరు ప్రతి రాత్రి స్వచ్ఛమైన మన్నాను తిన్నారు. వారిలో ప్రతి యొక్కరు ఆలాగు చేశారు. అయితే యిద్దరు ఆ దేశమును చేరిరి. పదిలక్షలలో ఒక్కరు.

55 పరీక్ష ఏమైయుండెను? ఒకే బండలోనిది వారందరు త్రాగారు; ఈ ఉదయ వేళ మనము భుజించిన రీతిగా, వారు అందరు ఒకే ఆత్మ సంబంధమైన మన్నాను భుజించిరి. అయితే వాక్య పరీక్ష వారిని ఋజువు చేసినది. కాదేషు–బర్నెయాకు

వారు వచ్చిన సమయమందు, వాగ్దాన దేశములోకి వారు ప్రవేశించుట మొదలు పెట్టగనే, వారు వాక్యము ద్వారా పరీక్ష చేయబడువరకు వారు వెళ్ళలేకపోయారు. అందరు–మిగతా పదిమంది తిరిగి వచ్చి "మనమది చేయలేము. ప్రజలు... మనము వారి యెదుట మిడతలవలెయున్నాము. వారివి గంభీరమైన కోటగోడలుగల పట్టణము. ప్రత్యర్థి చాలా ఎక్కువమంది" అని చెప్పారు.

56 అయితే, యెహోషువా, కాలేబులు ప్రజలను నిమ్మలపరచారు. " మనమది చేయుటకు చాలిన వారము" అని వారు చెప్పారు. ఎందుకని– వారు వాగ్దాన భూమిని విడువకముందు "నేను ఈ దేశమును మీకు యిచ్చియున్నాను. అది మీకు యిచ్చియున్నాను అది మీది" అని దేవుడు చెప్పాడు కనుక. అయితే ప్రతి పదిలక్షలలో ఒక్కరే.

57 షుమారు నామకార్థముగా పిలువబడు క్రైస్తవులు ఈ దినమందు ఐదు వందల మిలియన్లు ఉన్నారు. ప్రతి దినము ఒక తరము ముగియుచున్నది. ఈరోజు ఎత్తబడుట జరిగినట్లయితే ఏమౌతుంది? సార్వత్రికంగా ఐదు వందలు ఎత్తబడుటలో ఉండెదరు? వారు వెళ్ళిపోవుట, నీవు వార్తా పత్రికలో కూడా చూడవు. లేక నీవు ఎరుగలేవు. ప్రభువుయొక్క రాకడ రహస్యమైన రాకడ. ఆయన వచ్చి, దొంగిలించుకొనిపోవును. అది అంతటి చిన్న సంఖ్య. ఎంతవరకనగా...

58 " ఏలీయా ముందుగా రావలెనని– శాస్త్రులెందుకు చెప్పుచున్నారు" ? అని శిష్యులు యేసును అడిగినట్లుగా యుండు దినముల వలె యుండును.

"అతడు ఎప్పుడోవచ్చెను. మీరు అది ఎరుగలేదు." అని ఆయన చెప్పెను.

59 ప్రజలు ఏమి చేసియుండిరో, మీరు ఎప్పుడైనా ఆలోచించారా! ఏలీయా వచ్చుననే...వారు నమ్ముతూయుండిరి. అతడు వారి మధ్యనేయుండెను. మరి అది వారు ఎరుగలేదు.

60 ఆవిధముగానే మనుష్యకుమారుని రాకడయు ఉండును! ఆయన యెడల వారు ఆలాగుననే చేయుదురు. దేవుని ఆత్మ యిక్కడనేయున్నది. సరే. దానితో మనమేమి చేయబోవుచున్నాము? మన్నా తదితరమైన వాటిని భుజించి, మన మెదుగుతున్నట్లుగా కొనసాగకుండ ఆలాగు ఉండెదమా?

61 నేలలోకి విత్తనం ఏలా వెళ్ళునో? రెవ.పిట్స్ కొద్ది క్షణాల క్రితం మాట్లాడుచున్నట్లుగా విత్తనమును మీరెపుడైనా గమనించారా? భూమిలో అనేక విత్తనములు కలవు. దేవుడు నీటిపైన వెలుగుతో కదలినపుడు వెలుగుపుట్టినది. దేవుని యొక్క ప్రప్రథమ సన్నిదానము పలుకబడిన వెలుగు; అది దేవుని వాక్యము వలన కల్గినది. వెలుగు తీసికొనివచ్చునది ఇంకా దేవుని యొక్క వాక్యము మాత్రమే. విత్తనము ముందుగానే భూమిలోనున్నది. నీరు వెనుకకు వెళ్ళిపోయినపుడు, వెలుగు, విత్తనములను మాత్రమే మరియు వాటితో యుండిన బీజమును మాత్రమే వెలుగు పుట్టించెను; మొలచెను. దేవుడు తన సృష్టిని చేయుంచుచుండెను.

62 పరిశుద్ధాత్మ యివ్వబడినపుడు, ఈష్టరు ఉదయవేళ, మరొక వెలుగు భుమిని తాకినది. దేవుడు ఆయన భవిష్యత్ జ్ఞానమును బట్టి, భూమిపై యిక్కడయుండుననిముందుగా ఎరిగిన ఆ విత్తనములకు వెలుగును తెచ్చుటకు అదియివ్వబడెను. మొదటి ప్రకృతి విత్తనమును ఆయన ఎరిగినట్లుగానే, ఆత్మీయ విత్తనము ఎక్కడనున్నదో ఆయన ఎరిగియుండెను. దేవుడు మొదట భూమిని ఉనికిలోకి తెచ్చినపుడే, అప్పుడే నీ శరీరము యిక్కడే భూమిపై పెట్టబడియుండెను. మనము భుమిలో ఒక భాగమై మనమిక్కడ పడియున్నాము. ఆయన భవిష్యత్ జ్ఞానమును బట్టి ఆయనను ఎందరు ప్రేమించెదరో, ఎవరు ఆయనను సేవించెదరో ఎవరు ఆలాగు చేయరో అదీ ఆయన ఖచ్చితముగాఎరిగియుండెను. ఆయన భవిష్యత్ జ్ఞానము అది తెలియజేస్తుంది. అది ఆలాగు కాకపోతే, ఆయన దేవుడు కాదు. ఆయన అనంతుడు కాకుండ దేవుడు కాలేడు. ఆయన అనంతుడైతే, ఆయన అన్నియు ఎరిగియున్నాడు.

63 కాబట్టి, ప్రజలు తప్పులు చేయుచుండుట మీరు గమనించుడి. దాని యెడలవారు తొట్రిల్లు చున్నారు. దానియెడల వారు పరుగెత్తిపోవుచున్నారు. అది, ఇదీ అని వారు తలంచుచున్నారు. అయితే అది సరిగా పని చేయదు! మనమది చూచుచున్నది. అయితే సరిగా పనిచేయుచున్నది ఒకటియుంటున్నది. అదేదనగా దేవుని యొక్క సంపూర్ణచిత్తము కనుగొని, అందులో నిలబడి, ఎందుకొఅకు దేవుడు నిన్ను పిలచెనో అందులో యుండుట వలన సరిగా పనిచేయును.

64 సహోదరుడు జాక్, కొద్దిక్షణాల క్రితం అక్కడ పెర్షియన్ స్క్వేర్‌లో గజిబిజిలును గూర్చినదంతా చెప్పెను. ఒకటి యిటూ; ఒకటి అటూ వేదాంతులును తదితరమైన వారిని గూర్చి చెప్పెను. ఒక వేదాంతం, నీవు నేర్చుకోవాలంటే, అక్కడకు వెళ్ళుము.

65 లండన్‌లోని హైడ్‌పార్క్‌లోవలే అది అలాగే యుంటుందని నేనూహిస్తున్నాను. నేనక్కడయుంటిని. ప్రతి యొక్కరికి వారి స్వంత తలంపుయున్నది. అది - అదియెక బబులోనులోని ఆధునిక దినపు లోకము యొక్క ఘనీభవపు ముద్దయైయున్నది.

66 అయితే - సహోదరుడు పిట్స్, ఈ ఉదయం మనకిచ్చినటువంటి, తన మనోహరమైనవర్తమానమును మీరు గమనించారా? అతడు విరామ స్థలములో నుండి బయటకు వచ్చుచుండగా అక్కడతడు చిన్న ఈస్టరు లిల్లీని కనుగొన్నాడు. “ఆ గందరగోళమంతటి మధ్య” అది మనకు అది తెలియజేస్తూ “దానికి 'ఔనని' గానీ 'కాదని' గాని అను చెప్పు, వేరేదారి దానికి లేదు. ఆ గందర గోళాల మధ్య అందులో ప్రకాశించుచున్న దేవునియొక్క జీవము” తన పరిమళముతో అదక్కడేయున్నది. కారణం అదక్కడయుండుటకు దేవుడు దానిని నియమించాడు. అన్ని పోరాటములన్నిటిలో, ఎవరూ దానిని గమనించలేదు. ఆత్మసంబంధమైన దాని పోలికను వారు చూడలేదు.

67 అలాగే, ఈ రోజుకూడా మన యొక్క గొప్ప గొప్ప కూడికలలో, గుంపులలో, సంఘములలో సంఘశాఖల మొదలగు వాటిమధ్య ఆ విధంగా ఉన్నది. ఒకరు ఈ వైపునకు లాగుతున్నారు. మనం బాప్తిస్టులమై యుండవలసియున్నది. లేక ప్రేస్బిటేరియన్‌గా యుండవలసిఉన్నది. ఈ విధంగాయుండాలి, ఆవిధంగాయుండాలి లేక మరో విధంగాయుండవలసియున్నది యని లాగు చున్నారు. వాటిన్నిటి మధ్యలో ఎదుగుతున్న పువ్వు యొకటి ఉన్నది. దేవుని యొక్క శక్తి మనమధ్యనేయున్నది. మనమందరి మధ్యలో పుట్టి మనమధ్యనేయున్నది. కొద్దిగా, మనము నిలుపు చేసి, కొద్ది నిముషాలు చూద్దాము. నేరుగా మనమధ్యనే అది తెరవబడుట ఈ వారం కనిపెట్టి దానిని చూద్దాము. దేవుడు అది చేయునని మనము నమ్ముతున్నాము. మరిమీరు? (సభ 'ఆమేన్' అని చెప్పిరి. సంపా.)

68 మనమిప్పటికే క్రింద అంతస్తులో ఉండవలసియున్నదనుకుంటున్నాను. కాబట్టి

మనలో ఒక్కొక్కరము ప్రార్థించుకుందాము.

69 ప్రియమైన దేవా! నీ సన్నిధిలో మేము తలలువంచినపుడు, అడుగుటకు మేము తగినవారము కామని మేము భావిస్తున్నాము. అయితే మేము వచ్చినట్లయితే, నీవు మమ్ములను త్రోసివేయనని వాగ్దానము చేసితివి. ఇప్పుడే, తెలియజేయబడిన అనాగరికమైన ఈ వివరణలు అవి ఏవిధముగాను సిద్ధాంతములు కాదు. "పదిలక్షలలో నుండి ఒక స్వరము" అయితే ఒక విధముగా జ్ఞప్తించుకొనుటకే అవియున్నవి. ఎందుకనగా నీవు చెప్పియుంటివి.

**... జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నది దానికనుగొనువారు కొందరే.**

**కాగా పిలువబడినవారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే.**

70 ఓ! నిత్యుడగు తండ్రీ, ఈ రాబోతున్న వారములోని మహాసభల ద్వారా సువార్త వెలుగును ఈ నగరము పైకి పంపుము. పురుష, స్త్రీ రేతస్సులో ఉదహరించుటకు ప్రయత్నించినట్లుగా, నీయొక్క స్వంత గంభీరమైన జ్ఞాన ఆలోచనలో ఏలాగైనా ఏ విత్తనమైన ఉన్నట్లయితే, వారు మహాసభలోని హాజరుపట్టీలోకి వచ్చెదరుగాక! పరిశుద్ధాత్మ వారికి వెలుగు దయచేయునుగాక. మేము తలంచిన దానికంటే సమయము ఆలస్యమై పోయినదని మేము గ్రహిస్తున్నాము. దేవా! బహుశా ప్రజలకు ఉపయుక్తముకాగలదని. యిక్కడ యొక్కటి జరగాలని లేదా - లేదా ఆ ఆఖరి గొర్రెను పట్టుకొందుమని నమ్మకముతో యిక్కడకు వచ్చుచున్నామని ప్రార్థించుచున్నాము. గొర్రెలదొడ్డి నిండిపోతే,ఆ తరువాత గొర్రెల కాపరి తలుపుమూయునని మాకు తెలుసు.

71 నోవహు దినములలో ఉన్నరీతిగాయుండును. కుటుంబములోని ఆఖరి సభ్యుడు లోపలకు రాగానే దేవుడు ద్వారమును మూసివేసెను. వారు దెబ్బలుకొట్టారు బాదులుబాదారు. అయితే ఎంతో ఆలస్యమై పోయెను. ప్రియమైన దేవా! వారికి తరుణముండెను. "గొర్రెలు పోవు ద్వారము నేనే" అని నీవు చెప్పియుంటివి.

72 పద్యకారుని పాట ఎంతగా తాకుతుందోగదా! "తొంబదితొమ్మిది నీకు చాలవా? అయితే, లేదు. యింకొకటి కూడా ఉన్నది". అతడొక వేళ చిన్న నల్లగొర్రెకావచ్చు; లేక అతడు ఒక చిన్నది కాని వారు కాకపోవచ్చును. చిన్న ఆమె

కావచ్చును. లేక చిన్న అతను కావచ్చును. వారెక్కడయున్నా మన్నా మనకు తెలియదు. అయితే, ఆఖరిది లోపలకు రావలసియున్నది. అటుతరువాత తలుపు వేయబడును. ఓ దేవా! అన్ని సంగతులు ఎరిగిన వాడా! ఈ ఉదయం మా బ్రతుకులు పరిశోధించుము. ఆ ఆఖరి వానిని మేము కనుగొనునట్లు మేముఎక్కడకు వెళ్ళగలమో అక్కడకు మమ్ములనుపంపుము. అప్పుడు తలుపు మూయబడుతుంది. గొర్రెలకాపరి గొర్రెలతో కలసి లోపల ఉండును. ప్రభువా! అనుగ్రహము చూపుము. ఆ ఒక్కరు లోపలకు రావలసియుండినట్లయితే ఆ ఒక్కడు యిక్కడే యుండినట్లయితే...

73 "తండ్రి నాకనుగ్రహించినవారందరు నాయొద్దకు వత్తురు. నా తండ్రి వానిని ఆకర్షించితేనే గాని ఎవడును నాయొద్దకు రాడు."

74 ఏదైనా బలవంతము చేయునది ఈడ్పుయున్నను, లేక చిన్న భావనయున్ననూ, యిక్కడ ఈ సభలో, సభికులలో, యిక్కడగాని లేక క్రింద అంతస్తులో లేక వారెక్కడయుండినను వారు జవాబిచ్చుటకు ఒకరికి యిది సమయమౌతున్నది. "ఔను. ప్రభువా! దూరమై పోయిన దేశదిమ్మరిని నేనే. నా జీవిత మంతా దానితో పోరాడాను. నేను-నేను నేను రావలసియున్నదని భావించాను. అయితే ఈ రోజు నేను, ఓటమి వైపునకు ఊగులాడుచున్నాను. నేను పైకి వెళ్ళ లేకున్నాను. క్రిందకు రాలేకున్నాను. నేను ఎటు వెళ్ళలేకున్నాను. అని వారు జవాబు చెప్పవచ్చును. ఓ! ఆ గొప్ప కాపరి వచ్చి, జాలిగల హస్తాలు చాచి, క్రిందకి వచ్చి అతనిని క్షేమంగా లోపలకు తీసుకొని వచ్చునుగాక. ఆయన భుజములపై దానిని పెట్టుకొని క్షేమంగా తిరిగి తెచ్చునుగాక.

75 ప్రభువా! యిక్కడ ఒకరుయుండ వచ్చును ప్రభువా! వ్యాధిగ్రస్తునిగా, అదే స్థితిలో ఉండి యుండవచ్చును. "ఇక ఏదీచేయలేము" అని వైద్యుడు చెప్పాడు. దానినుండి విముక్తికై అతడు గట్టి ప్రయత్నం చేశాడు. అయితే అతడు తప్పించుకో లేక పోయాడు. అది అతనికి మించినదై పోయినది. అతడు అక్కడ చేయుగల్గినది ఏమి లేదు. అతని ఔషదము, ఆతని కత్తి అది చేయలేక పోయినది. అయితే ఓ ప్రభువా! నీ బలమైన బాహువుకు దూరమైనది ఏధి లేదు. నీ వాక్యమే నీ బాహువు. అందుచేత ప్రియమైన దేవా! ఈ ఉదయం నీతో మాట్లాడుచున్నపుడు, నీవు దిగివచ్చి వ్యాధితో నున్న వానిని, తనకుతాను సహాయం చేసికోలేని వానిని పట్టుకొనుము.

అన్ని, శాస్త్రపరిశీలనలో యుండి, వైద్యుని యొద్ద నుండి దూరమైన వారు స్వస్థత పొందుదురు గాక. ప్రభువా! అనుగ్రహముచూపుము.

76 దావీదును గూర్చి మేము తలంచుచున్నపుడు, కొద్ది గొర్రెలను కాయుటకు అతనికి బాధ్యత అప్పజెప్పబడెను. అవి కేవలం కొద్ది మాత్రమే. అయితే ఒక రోజు ఒక ఎలుగుబంటి వచ్చి ఒక చిన్న గొర్రెను పట్టుకొని తీసికొని వెళ్ళినది. 'దానిని తినివేయుటకు వెళ్ళినది. (కేన్సరు శరీరాన్ని తినివేసినరీతిగా) లేక భీకరమైన సింహము వలె అదియున్నది. అయితే దావీదు, మరిన్ని తుపాకులు కల్గియుండిన వాడుకాదు. కత్తులు గల్గిన వాడు కాదు. అయితే ఒడిశెలు మాత్రమే అతని యొద్దయున్నది. దానితో గొర్రెవెంటబడ్డాడు. ఆ చిన్న గొర్రెను ఆ జంతువు చంపుటకు సంసిద్ధపడగానే, వడిశెలతో అతడు దానిని చంపాడు. కేవలం ఆ చిన్న, ఆయుధము. చర్మపు ముక్క దానికి దారము అది; అయితే దానియందు అతడు నమ్మకముంచాడు.

77 ప్రభువా! మాలో గొప్ప ప్రజ్ఞావంతులు మా మధ్య లేరు. మేము చిన్న వారము. చిన్న ప్రార్ధనా పరులమైయున్నాము. అయితే ఈ ఉదయం, తండ్రి గొర్రెల వెంబడి వచ్చుచున్నాము. ఆ స్త్రీ వీధులలో భయంకరముగా తిరుగుతూ సిగరెట్లు త్రాగుతున్న, ఆస్త్రీ, సిగరెట్లు వలన సమాదానం కోరుకుంటున్నది. ఆ పురుషుడు గ్లాసును వాసన చూచి, వెనుక పెట్టుకొనుటకు ప్రయత్నంచేస్తున్న ఆ పురుషుడు; అయితే శత్రువు అతన్ని గట్టిగా పట్టుకున్నది. మంచి చేయాలనుకుంటున్న ఆ అబ్బాయి, లేక అమ్మాయి, చెడ్డ కార్యాలనుండి విడుదల పొందుటకు బలము లేనివారైపోయారు. ఈ ఉదయం, ఆగొర్రెను కోరుతూ ప్రభువైన యేసు నామములో మేము వచ్చుచున్నాము. మేము శత్రువును ఎదిరించు చున్నాము. ఎందుకనగా, అది స్వల్ప విషయము. ఒక వడిశెల; ఒక ప్రార్ధన. అయితే తండ్రి మందలోకి తిరిగి దానిని తెచ్చుటకై మేమొచ్చుచున్నాము. మా చేతులలోకి అప్పజెప్పబడిన వాటి నిమిత్తం మేము లెక్క జెప్పవలసివారమై యున్నాము. ప్రజల హృదాయాలలో నున్న విశ్వాసమును తాకినట్లుగా దేవుని శక్తియుండును గాక. పడిపోయిన ఆ ఆత్మ ఈ ఉదయం తిరిగి వచ్చునుగాక. ఈ జీవితము యొక్క శోధనలు వాటిని విడచిపోవునుగాక. అతడు వెళ్ళునుగాక. యజమాని భుజాలపై క్షేమంగా యుండి, తిరిగి తాను క్షేమముతో కొనిపోబడునుగాక. యేసు నామములో అడుగుచున్నాము. ఆమేన్.

78 దేవుడు మిమ్ములనందరిని దీవించునుగాక! రేపు మిమ్ములను చూచువరకు, నేను పరిచర్యను సహోదరుడు షకారియన్‌కు అప్పగించుచున్నాను.

(టేపుమీద ఖాళీ- సంపా.)

☆☆☆☆☆☆☆

79 ఇది నేను – నేను అనుకుంటున్నాను... మీ ఎదుట, దేవుని దృష్టికి నేను ఎక్కువ కృపను పొందియుంటినని నిరీక్షణను కల్గియున్నాను. మీ ఎదుట ఒక తప్పయిన దానిని మీకు తెలియజెప్పుటకు నేనిక్కడ నిలబడియున్నానని నమ్ముచున్నాను, నిన్ననే నేను నాయొక్క ఏభై ఆరవ పుట్టినరోజును దాటియున్నాను. ఇది యొక ముసలివాడైన ఒక మనుష్యుని వర్తమానము కాదు. నేను చిన్న, బాలుడైనైయుండినప్పటినుండి ఇది నేను నమ్మియున్నాను. మరియు ఇది సత్యము కానట్లయితే, దేవుడు భుమిపై కలిగియున్నటువంటి అతి బుద్ధిహీనుడను, నేనే ఔతాను. ఈ కారణము కోసమే నేను నా సంపూర్ణ బ్రతుకును యిచ్చియున్నాను. మరి నేనిది విధేయతో చెప్పవచ్చా! నాకు పది వేల జన్మలున్నా, నా అభిప్రాయాన్ని నేను మార్చుకొనను.

80 స్వస్థత, ప్రతి వ్యక్తికి అందుబాటులో నున్నది, జ్ఞప్తించుకో! స్వస్థత నీలోనే యున్నది. దేవుడు, అత్తి చెట్టును (పీచ్ చెట్టును) ఏదెను తోటలో ఎప్పుడు నాటియుండెనో, అప్పుడే అందులో ఉండే ప్రతి పీచ్‌ను, ఆయన పీచ్ చెట్టులో ఉంచెను. మీరు చూశారా! పీచ్ చెట్టు లేదా ఏపిల్ చెట్టు, లేదా ఏ పండు చెట్టు భూమిలోని నీరు త్రాగి, అది ఎదగవలసినదే. ఇపుడు, ఆ సంభావ్యతా బలములు కల్గిన ప్రతియొక్కరు మీకు అందించుటకు మీలో మీరే కల్గియున్నారు. ఎందుకనగా అది దేవుడైయున్నాడు. మీరు క్రీస్తులో బాప్తిస్మము వలన (నీటి బాప్తిస్మము వలన కాదు) ఆత్మ బాప్తిస్మము వలన నాటబడినప్పటి నుండి కల్గియున్నారు. నీటి బాప్తిస్మము వలన మీరు క్రీస్తులోనికి రారు. ఆత్మ సంబంధమైన బాప్తిస్మము వలన వచ్చెదరు.

81 ప్రభువు చిత్తమైతే, రేపు మధ్యాహ్నం, దానిమీద నేను మాట్లాడబోవుచున్నాను. దాని యొక్క నిజమైన సారాంశము ఏంటి-ఏలాగు అనునది మాట్లాడుదును. మధ్యాహ్నం మనకది ఉన్నది కనుక, అది మీ యితర కూటములలో చొరవచేసికొనదు.

82 ఇపుడు, చూడుడి! ఇక్కడున్న మీరు ఒక్కొక్కరు విశ్వాసులుగా నిలబడియున్నారు. ఔనా! ఆలాగైతే క్రీస్తులో నున్న జీవము మీలోనున్నది. మీరది

గ్రహించగల్గితే, అది చేయగలదు.

83 మిమ్ములను దానినుండి నిలుపుచేయుట, మిమ్ములను అంధులనుగా చేయుట, అది సాతాను పనియౌతుంది. వాడు మిమ్ములను గ్రుడ్డివారగునట్లు చేయగలదు. గమనిస్తున్నారా! అనగా నీవెక్కడకు వెళ్ళుచున్నావో నీకు తెలియదు. గ్రుడ్డివాడైన ఒక మనుష్యుడు అతడెక్కడకు వెళ్ళుచున్నది ఆతనికి తెలియదు. చూడగల్గిన ఒకని అంతర్దృష్టి అతడు వెదక వలసిఉన్నది. మనం అర్థం చేసుకొనేవరకు సత్యమనగా ఏమిటో! ఒకరు మనకు చెప్పవలసియున్నది.

84 క్రీస్తు నీ కొరకు చనిపోయాడు. నీవు లోకములో నుండి తీయబడి క్రీస్తులో నాటబడితివి. నీలో అవసరమైన ప్రతిది కూడా పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలన నీలోనేయున్నది. అది నిజముకాదా? నీవు చేయవలసినది యొకటే యొకట, దానిలోనిది త్రాగుటకు మొదలు పెట్టుము.

85 చెట్టు ఏలాగు త్రాగుచు అది దాని ఆకులును దాని మొగ్గలును మొలిపించును. ప్రతి సంవత్సరము ఫలము యిచ్చు చున్నది. ఫలము నేలలో లేదు, ఫలము చెట్టులోఉన్నది. ఎంత మంది అది అర్థం చేసుకున్నారు. వారు "ఆమేన్" అని చెప్పండి. (సభ "ఆమేన్" అని చెప్పిరి– సంపా.) కనుక చూడుడి! ఫలము చెట్టులో ఉన్నది. ప్రతి చెట్టు కూడా దాని ఊటలోనిది త్రాగవలెను. వర్షము వచ్చి ఆ మొక్క త్రాగుటకు, దానికి ప్రాణము యిచ్చును. అది త్రాగుకొలది అది పెరుగుతుంది.

86 నిండుగా మొగ్గవేయు స్థితికి వచ్చువరకు పెరుగుతుంది. సంఘము ఏలాగు వర్థిల్లి అత్యున్నత దశనొందుకొనునో ఆలాగుండును. ఈకాలములో ఏలాగు వికసించునట్లు చేయునో ఆలాగు చేయును.

87 మనము త్రాగుతూ, ఎదుగుతాము. అయితే మొక్క త్రాగుటకు నిరాకరించినట్లయితే, ఆలాగైతే మొక్క ఎదుగలేదు. అది యిప్పుడు నీవు వ్యక్తిగతంగా నమ్మినట్లయితే!

88 పరంపరంగా, నీవు ఏ కార్యాలు చేసితివో, నీవేమి చేయకూడదో మొదలైనవి కూటములలో ప్రభువు పలు విషయాలు చూపించును! ఔనా! ఈ ఉదయం పరిశుద్ధాత్మ మనపైకి దిగివచ్చి, ఆలాటివి మనము నిలబడి యుండుగనే చేయునని మనం నిరీక్షించియుంటిమి. అయితే నేను ఎదురుచూచున్నాను.

89 ఇది ఉద్రేకముగల భాగమని అనుకుంటున్నాము. క్రింద అంతస్తువారు యిక్కడనుండి మనలనురమ్మని కోరుచున్నారని అనుకొంటున్నాను. చూశారా! వారు మనకై ఎదురు చూచుచున్నారు. మనమే యిపుడు ఆలసమైపోయాము.

90 అయితే ఇది విశ్వసించుము. నీ నిండు హృదయంతో దయతో చేయుము. నేను - నేను ఒక నమ్మకమైన వ్యక్తిగా మీ దృష్ఠికి నేను కృపపొందితే, ఇది నమ్మండి. ఇప్పుడు ఒకరిపై - ఒకరు చేతులుంచండి.

91 చూడుడి, "విలియం బ్రెన్‌హాం వలన ఈ సూచ క్రియలు జరుగును". అని బైబిల్ చెప్పుటలేదు. "ఇది ఓరల్ రాబర్ట్ ను మాత్రమే వెంబడించును" అని చెప్పలేదు. "ఇది సహో, కోప్ ను లేక మరోకరినే" అని చెప్పలేదు.

92 "ఈ సూచక క్రియలు వారిని వెంబడించును" బహువచనము- నమ్మిన వారివలన. వారు రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థతనొందుదురు. నీలో నున్న దేవుని యొక్క శక్తి అది. నీవు చేయి పెట్టిన వ్యక్తికి జీవము తెచ్చునది. పరిశుద్ధాత్మ యొక్క జీవమిచ్చు వనరు అది.

93 ప్రియమైన దేవా! యేసు క్రీస్తు నామములో సంఘమున్నటువంటి ఈ సంకట సమయమున, భయభీతులు లేనివారై ఈ రెండవ దానిలో నిలబడుదురుగాక. సమాధిలో నుండి క్రీస్తును లేపిన శక్తి, వారు రోగులమీద చేతులుంచినపుడు "వారు స్వస్థతనొందుదురు" అను యేసు ఆజ్ఞయగు, సువార్త సత్యముకై వారిని జీవింప జేయునుగాక. ప్రతియొక్క దయ్యపు శక్తి, ప్రతి వ్యాధి, ప్రతి రోగము, ప్రతిబాధ, ప్రజలకు సంభవించే ప్రతి హింస, విశ్వాసమునుబట్టి ఇపుడే అది విడచిపోవునుగాక! నమ్ముచున్న వారముగా, యేసు క్రీస్తు నామములో మేమది అడుగుచున్నాము. ఆమేన్.

94 అది ఆయన చేయును యని మీరు అది నమ్మినట్లయితే. యిపుడు మీ చేతులు పైకెత్తి ఆయనకు స్తుతి సమర్పించుడి.

95 ప్రియమైన దేవా! ఇది జరుగకపోతే, ఈ బిడ్డ చనిపోతుంది ప్రభువా! యేసుక్రీస్తు నామమున ఈ ముడిని నేను గద్దిస్తున్నాను. ఈ అమాయిక బిడ్డను ఇది విడచిపెట్టును గాక. ఆమేన్.

వైధ్యులు ప్రయత్నించారు. విఫలులైపోయారు. నమ్మికమాత్రముంచుము.

# *One In A Million*

***65-0424 Vol.18-1***

# పదిలక్షలలో ఒక్కరు

"పదిలక్షలలో ఒక్కరు" అను ఈ వర్తమానము, అమెరికా దేశములోని లాస్ ఏంజెల్స్‌లోని క్లిఫ్టన్స్ అల్పాహారశాలనందు, 1965 వ సంవత్సరము, ఏప్రియల్ మాసము 24వ తేది, ఫుల్‌గాస్పల్ బిజినెస్‌మెన్స్ ఫెలోషిప్ ఇంటర్ నేషనల్ ఉదయవేళ ఆహార సమయమందు, సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారిచే ప్రసంగించబడినది. మేగ్నటిక్ టేప్ రికార్డింగ్‌నుండి నోటచెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటపైకి సక్రమముగా యధీనము చేయుటకై ప్రతియొక్క ప్రయత్నము చేయబడినది. మరియు సవిస్తారముగానున్న దీనిని ముద్రించి **Voice of God Recordings** వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

విశ్వాసులు స్వయిచ్ఛగా యిచ్చిన సహాయమువలన ఈ పుస్తకము లభ్యము కాగల్గినది.


ప్రచురణ 2004

VOICE OF GOD RECORDINGS

P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.

**VOICE OF GOD RECORDINGS INC.**

India Office

**28, Shenoy Road, Nungambakkam, Chennai - 600 034. South India.**

**Phone : 044-28274560 Fax : 044-28256970**

## Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.

For more information or for other available material, please contact:

Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org